05ATP25_05ATP25.qxd 26-06-2025 PM 10:19 Page 1



## హెచ్ఎన్ఎస్ఎస్ రోడ్డు పనులను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



రోడ్డు పనులపై ఆరా తీస్తున్న స్పెషల్ డిప్యూటి కలెక్టర్

**పుట్లూరు, జూన్ 26 ప్రభాతవార్త**

అనంతపురం టు విజయవాడ హెచ్ఎన్ఎస్ఎస్ రోడ్డు పనులను గురువారం మండలంలోని ఏ.కొండాపురం వద్ద స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ల్యాండ్ అక్వేసన్ అనంతపురం-2 మల్లికార్జునుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ శేషారెడ్డి, విఆర్ఓ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం



మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జూన్ 26 ప్రభాతవార్త**

మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనమవుతాయని ఎస్ఐ వెంకట నరసింహ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా గురువారం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాల నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ఎస్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సర్కిల్లో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగించి యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. వారితోపాటు వారి కుటుంబాలు కూడా బజారుపడుతున్నాయన్నారు. మాదకద్రవ్యాలు తీసుకొని కొంత మంది ఉన్మాదులుగా మారుతున్నారన్నారు. మత్తుపదార్థాలకు అలవాటు పడి యువత వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకుంటున్నారన్నారు. పిల్లలు కళాశాలలకు వెళుతున్న సమయంలో ఎవరి వెంట తిరుగుతున్నారు వారి స్నేహాలు ఎలా వున్నాయి తదితర అంశాలను తల్లిదండ్రులు గమనిస్తూ వుండాలని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, సచివాలయ సిబ్బంది, కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినీలు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, జూన్ 26 ప్రభాతవార్త**

డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యతని ఇన్‌చార్జ్ తహశీల్దార్ రాము, ఎస్ఐ రామాంజనేయరెడ్డి. ఎంపిడిఓ కరుణసాగర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో పోలీస్‌స్టేషన్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సలీం, హర్షవర్ధన్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజమణి, విఆర్ఓలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

**తాడిపత్రిటౌన్, జూన్ 26 ప్రభాతవార్త**

స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా సంఘం తరపున ఈ నెల 24,25, ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లో జరిగిన సబ్ జూనియర్, జూనియర్ క్యోరూగి, పూంసే జాతీయ స్థాయి పోటీల్లో అనంతపురం జిల్లా క్రీడా కారులు ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో పలు పథకాలు సాధించడం జరిగింది. ఇందులో భాగంగా క్యోరూగి విభాగంలో జి.యోగచర్విత(స్వర్ణం), ఎ.జినిత్‌కుమార్(స్వర్ణం),జి.హర్షవర్ధన్‌రెడ్డి(రజతం),వి.శ్రీభవిష్య(రజతం), ఎస్.దేవాన్ష్‌రెడ్డి(కాంస్యం),జి.శ్రీనివాస్‌కళ్యాణ్ (కాంస్యం), పూంసే సబ్ జూనియర్ బాయ్స్ విభాగంలో బి.నివేద్(కాంస్యం),ఉమామహేష్ (కాంస్యం), బి.నితేష్ (కాంస్యం) సాధించి మన రాష్ట్రానికి ఓవర్ ఆల్ 3వ ఛాంపియన్ షిప్ రావడంలో ముఖ్యపాత్ర మన జిల్లా క్రీడాకారులది కావడం మన జిల్లాకు గర్వకారణమని స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివయ్య, కార్యదర్శి సాయి బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు నరేష్, రామాంజి పాల్గొన్నారు. ప్రతిభ చూపడం పట్ల క్రీడాకారుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూన్ 26 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై తాడిపత్రి పట్టణ సమీపంలోని ఆటోనగర్ వద్ద వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మాదకద్రవ్యాల వినియోగ రుగ్మతలతో బాధపడుతున్నారన్నారు. మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నా పొలానికి దారి ఏర్పాటు చేయండి

**యాడికి, జూన్ 26 ప్రభాతవార్త**

తన పొలానికి దారి ఏర్పాటు చేయాలని మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డిని కోరారు. సర్వే నెంబర్ 402-ఎఫ్‌లో సదరు రైతు పొలం వుందని ఆ పొలంలో కాలువ నిర్మాణం జరిగిందని కాలువకు ఇరువైపులా రహదారి వుండడం, తన పొలం కంటే ముందు భాగంలోని రైతు శంకర్‌రెడ్డి కాలువకు వున్న రహదారిని తవ్వుకొని పొలంలోకి సాగు చేసుకున్నాడని దీంతో తను పొలంలోకి వెళ్లడం కష్టంగా వుందని తనకు తగు న్యాయం చేయాలని తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు.

## గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడమే ముఖ్యమంత్రి బాబు లక్ష్యం

- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జూన్ 26 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. యువత గంజాయి మత్తులో పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి ప్రవర్తన తీరుపై గమనిస్తు ఉండాలని యువత తల్లిదండ్రులకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివనారాయణస్వామి, పట్టణ సిఐ డి.వి.నారాయణరెడ్డి, ఎక్సైజ్ సిఐ రామ్మోహన్, ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్, ఎంఈఓ చెన్నకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దకే బియ్యం

**యల్లనూరు, జూన్ 26 ప్రభాతవార్త**



రేషన్ అందచేస్తున్న దృశ్యం

65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్ళి రేషన్ పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ తహశీల్దార్ రాము తెలిపారు. ముందుగా మండల కేంద్రంలోని వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి ఇన్‌చార్జ్ తహశీల్దార్ రాము రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 తేదీ నుండి 30వతేదీ వరకు 65 సంవత్సరాలుపై బడిన వారికి వికలాంగులకు మంచానికి పరిమితమైన వారు ఎవరు రేషన్‌షాప్ వద్దకు రాకుండా చూసుకోవాలని తెలిపారు. రేషన్ సరుకులు వారి ఇంటి వద్దకే వెళ్ళి చేర్చాలని ఆయన తెలియచేశారు.

## అనంత రూరల్ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచుదాం

- గ్రేడ్ 1 కార్యదర్శి శ్రీధర్ రావు



అనంత రూరల్ పంచాయతీ లో చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం అనంత రూరల్ గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలని అనంత రూరల్ గ్రేడ్1పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రావు కార్మికులకు తెలిపారు. గురువారం అనంత రూరల్ పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు తడి పొడి చెత్త సేకరణను పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, గ్రామం లోని ప్రతి ఇంటికి పోయి ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిని పరిశుభ్రంగా ఉంచుదాం

- గ్రేడ్ 1 కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామాని పరిశుభ్రంగా ఉంచాలని ఉప్పరపల్లి గ్రేడ్ 1పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ కార్మికులకు తెలిపారు. గురువారం ఉప్పరపల్లి పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు తడి పొడి చెత్త సేకరణను పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, గ్రామం లోని ప్రతి ఇంటికి పోయి ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**తాడిపత్రిటౌన్, జూన్ 26 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 65 సంవత్సరాలు పైపడిన వృద్ధులకు, దివ్యాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటివద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్న ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్‌లో వృద్ధులు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వాళ్ల ఇంటి వద్దనే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ సోమశేఖర్, సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్ ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, స్టోర్ డీలర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ఇంటి వద్దకే రేషన్ అందుకున్న వృద్ధులు ప్రభుత్వంపై ప్రశంసలు జల్లు కురిపించి సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## అవినీతికి తావులేకుండా సామాజిక తనిఖీలు నిర్వహించాలి

- అవినీతి నిగ్గుతేల్చాలి, అవకతవకలు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలి
- ఎంపిడీఓ సాక్షిగా హుకుం జారీ చేసిన ఎంపిపి భర్త, వైకాపా మైనార్టీ సెల్ నాయకుడు తుమ్మల షామీర్‌బాష



సమావేశంలో మాట్లాడుతున్న షామీర్ బాష

**ఓబుళదేవరచెరువు, జూన్ 26, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా 2024-25 సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో చేసిన ఉపాధి పనుల్లో అవినీతికి తావులేకుండా పారదర్శకంగా సామాజిక తనిఖీలు నిర్వహించాలని ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను భర్త, వైకాపా మైనార్టీ సెల్ నాయకుడు షామీర్‌బాష అధికారులకు హకుం జారీ చేశారు. గురువారం ఎంపీడిఓ సమావేశ భవనంలో ఎంపీడిఓ శివరాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఏపిఓ మంజులు, సుధాకర్, ఈసీ షెక్షావలి, ఎస్సార్పీ నీలకంఠ, డీఆర్పీలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నారు. అనంతరం వచ్చిన ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, ఎంపిపి భర్త తుమ్మల షామీర్‌బాష సైతం అధికారిక సమావేశంలో పాల్గొన్నారు. ఎంపిపి భర్త మైకు తీసుకుని 2024-25 కూటమి ప్రభుత్వం పాలనలో ఉపాధి పనులను యంత్రాలతో చేయించారని, చేసిన పనులే పదే పదే చేసి వాటికి బిల్లులు చేశారన్నారు. కూలీలకు ఉపాధి పనులు కల్పించకుండా జేసిబీలతో పనులు చేయించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయన్నారు. అవినీతిని అరికట్టాల్సిన అధికారులు వారికి అండగా నిలుస్తూ ప్రజాధనాన్ని తలా కొంచం పంచుకుని దోచుకున్నారని దుయ్యబట్టారు. అవినీతిని నిగ్గుతేల్చాలని, అవకతవకలకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతి, అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అధికారిక సమావేశంలో ఎటువంటి ప్రోటోకాల్ పాటించకుండా హెచ్చరికలు, హకుంలు జారీ చేయడం ఏంటని సమావేశానికి వచ్చిన వారు విస్తుపోయారు. వారించాల్సిన ఎంపీడిఓ నిచ్చేస్టుడిలా చూస్తు ఊరకుండిపోయారే తప్ప వారించిన పాపాన పోలేదు. మహిళా రిజర్వేషన్‌ను అపహాస్యం చేస్తున్న రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అధికారులు మౌనం వహించడం ఎంతవరకూ సమంజసమో మరి వారికే తెలియాలి. సమావేశం సాక్షిగా ఎంపీడిఓ ఎంపిపి భర్తకు సీటును పంచిఇవ్వటం కొసమెరుపు. సమావేశం అనంతరం కార్యాలయం వెలుపల టిడిపి నాయకులు, ఎంపిపి భర్త షామీర్ బాషలు పరసర్పం వాగ్వివాదం చేసుకుని గత 5 ఏళ్లలో సైతం అవినీతి జరిగిందని వాటిపై కూడా చర్చించాలని సవాల్ చేశారు.

## ఆకుతోటపల్లిని పరిశుభ్రంగా ఉంచుదాం

- గ్రేడ్ 1 కార్యదర్శి అశోక్ బాబు



ఆకుతోటపల్లి పంచాయతీ లో చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలని ఆకుతోటపల్లి గ్రేడ్1పంచాయతీ కార్యదర్శి అశోక్ బాబు కార్మికులకు తెలిపారు. గురువారం ఆకుతోటపల్లి పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు తడి పొడి చెత్త సేకరణను పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, గ్రామం లోని ప్రతి ఇంటికి పోయి ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ. నారాయణపురం పంచాయతీని పరిశుభ్రంగా ఉంచుదాం

-గ్రేడ్ 1 కార్యదర్శి ప్రవీణ్ బాబు



ఏ.నారాయణపురం పంచాయతీలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం ఏ. నారాయణపురం గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలనిఏ.నారాయణపురం గ్రేడ్1పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు కార్మికులకు తెలిపారు. గురువారం ఏ. నారాయణపురం పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు తడి పొడి చెత్త సేకరణను పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, గ్రామం లోని ప్రతి ఇంటికి పోయి ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు లైసెన్స్‌లు తప్పనిసరి

**యల్లనూరు, జూన్ 26 ప్రభాతవార్త**

వాహనదారులకు లైసెన్స్‌లు తప్పనిసరి అని ఎస్ఐ రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ బయట వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ఆర్‌సి, లైసెన్స్, హెల్మెట్ తప్పని సరిగా వుండాలన్నారు. ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఎస్ఐ హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగ రాజు, నవీన్ పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

## ఘనంగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు



పాస్టర్‌కు చెక్కును అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 26 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమం గురువారము అనంత రూరల్ మండలం రాచనాపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరం, ఆ సంఘం అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో దేవుని మహిమకరంగా నిర్వహించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు అధ్యక్షతన, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి.మనష్షే ప్రార్థించగా దైవ సేవకులు పాటలు పాడి దేవుని నామాన్ని ఘనపరిచారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పీ మార్కు ఆరాధన జరిపించారు.ముఖ్య ప్రసంగీకులు రెవ. డాక్టర్. కె. స్టీవెన్ సురేష్ ఆర్చ్ బిషప్ ఆఫ్.ఎ.సి.ఐ. హునసుర్, కర్ణాటక.యెహోవా నిన్ను నిత్యము నడిపించును క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచి నీ యెముకలను బలపరచును నీవు నీరు కట్టిన తోటవలెను ఎప్పుడును ఉబుకుచుండు నీటి ఊటవలెను ఉండెదవు అను లేఖనముల నుంచి 5 ఆశీర్వాదములు అసోసియేషన్ పై పలికినారు. యెహోవా నిన్ను నిత్యము నడిపించును . మేఘ స్తంభము వలె అగ్నిస్తంభము వలె వాక్యము మరియు పరిశుద్ధాత్మ దేవుడు తోడు ఉండి నడిపించును. క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచినీయెముకలను బలపరచును. క్రీస్తు సంఘమును బలపరచుచున్నాడు. నీవు నీరు కట్టిన తోటవలెను ఫలించెదవు. అతిథులు రెవ. బెంజిమెన్ గాడ్స్ గ్రేస్ మినిస్ట్రీస్ ట్రస్ట్, బెంగళూరు ప్రసంగమును తెలుగులోనికి తర్జుమా చేశారు. అధ్యక్షులు రెవ. బందెల రాజు ఏవో బైబిల్ మిషన్ శుభాకాంక్షలు తెలియజేసి పదివేల రూపాయలు అసోసియేషన్ డొనేషన్ ఇచ్చారు.అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, వైస్ ప్ర సిడెంట్ పాస్టర్ పీ.మార్కు,సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా, పాస్టర్.కె. లాబాన్ సుధాకర్ పాస్టర్. విజయ్ సింహ పాస్టర్ చార్లెస్ నాయక్, పాల్గొన్నారు. గౌరవ సలహాదారులు పాస్టర్ ప్రకాష్ ఎల్లనూరు, పాస్టర్ శాంసన్ నాయక్,పాస్టర్, గిద్యోను,పాస్టర్ చెల్లా కిషోర్, పాస్టర్ హరికృష్ణ, పాస్టర్ జేమ్స్ పాల్ నాయక్, పాస్టర్ విజయ్ కుమారి,శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ తరపున ముఖ్య ప్రసంగీకులు రెవ. డాక్టర్. కె. స్టీవెన్ సురేష్, ఆర్చ్బిషప్ ఆఫ్.ఎ.సి.ఐ. హునసుర్, కర్ణాటక, మరియు రెవ. బెంజిమెన్, గాడ్స్ గ్రేస్ మినిస్ట్రీస్ ట్రస్ట్, బెంగళూరు చేతుల మీదుగా పాస్టర్ కే లాజరస్ క్రీస్తు విశ్వాసుల సంఘము గార్లదిన్నె 20,000/- పాస్టర్ చార్లెస్ నాయక్ బేతనియా ప్రేయర్ హౌస్ అనంతపురం 25,000/- చర్చి నిర్మాణము నిమిత్తము ఆర్థిక సహాయము అందజేశారు. 5వ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేశారు. వార్షికోత్సవానికివిచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. అనంతరం ఆర్చ్ బిషప్ రెవ. డాక్టర్. కె. స్టీవెన్ సురేష్ ప్రార్థన, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించారు. దైవ సేవకులు అందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.

## రుద్రంపేట ను పరిశుభ్రంగా ఉంచుదాం

- కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I కార్యదర్శి యు.హిదయాతుల్లా



రుద్రంపేటలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ ని పరిశుభ్రంగా ఉంచాలని కక్క లపల్లి క్లస్టర్ గ్రేడ్1పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా కార్మికులకు తెలిపారు. గురువారం రుద్రంపేట పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు తడి పొడి చెత్త సేకరణను పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, గ్రామం లోని ప్రతి ఇంటికి పోయి ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీని పరిశుభ్రంగా ఉంచుదాం

- గ్రేడ్ 2 కార్యదర్శి సర్దార్‌వలి



కురుకుంటలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కురుకుంటగ్రామపంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలని కురుకుంట గ్రేడ్ 2:పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి కార్మికులకు తెలిపారు. గురువారం కురుకుంట పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు తడి పొడి చెత్త సేకరణను పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, గ్రామం లోని ప్రతి ఇంటికి పోయి ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీమా మంజూరు కొరకు మంత్రులకు వ్రాసిన లేఖపై డిఏఓ విచారణ



అర్జీదారుడు కేదార్ నాథ్‌తో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ

వజ్రకరూరు, జూన్ 26 ప్రభాతవార్త

మండలంలోని చాబాల గ్రామంలో 2021 సంవత్సరంలో మిరప పంట ను సాగుచేసిన రైతులకు భీమ మంజూరు చేయాలంటూ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆర్థికశాఖమంత్రి పయ్యావులకేశవ్‌కు వ్రాసినలేఖలపై గురువారం జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ విచారణ చేపట్టారు. 2021 సంవత్సరంలో మిరపపంట సాగునుచేసిన రైతులు ఈ కేవైసీ చేయించుకుని ప్రభుత్వ నిబంధనలు పాటించినప్పటికీ గ్రామంలో ఇద్దరికి మాత్రమే బీమా మంజూరు అయిందని మిగిలినవారికి మంజూరు కాలేదని గ్రామానికి చెందిన కేదార్నాథ్ అనే రైతు మంత్రులకు రిజిస్టర్ పోస్టు ద్వారాఫిర్యాదు చేశాడు. డిఏఓ నేరుగా ఫిర్యాదు దారిని ఇంటికి ఇంటికి చేరుకుని ఆయన పెట్టిన ఫిర్యాదును చదివి వినిపించారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ బోరు బావులుకింద సాగుచేసినవారికి మాత్రమే భీమ మంజూరఅయిందని తెలుప గా అతను కూడా బోరుబావి క్రింద సాగు చేసినట్లు తెలిపాడు. బ్యాంకులలో రుణం తీసుకున్న పంట ఆధారంగా కూడా బీమాను మంజూరు చేస్తారని ఆమె తెలుపగా, మిరప పంటకు రుణం తీసుకున్నట్లు ఆయనతెలిపారు. తాము జాబితానుమాత్రమే రూపొందిస్తామ ని కమిషనరేట్ వారు మాత్రమే అభిమానులు మంజూరు చేస్తారని ఆమె తెలిపారు. గ్రామంలో ఇద్దరుకు మాత్రమే ఎలా మంజూరు అవుతుంది మిగిలిన వారికి ఎందుకు మంజూరు కాలేదు దానికి సంబంధించిన వివరాలు తెలపాలని పట్టుపట్టారు. స్థానిక రైతులుకూడా కొందరు ఈవిషయంపై గట్టిగామాట్లాడారు. భీమా మంజూర య్యే అవకాశాలు ఏవైనాఉంటే పరిశీలించాలనికోరారు. వివరాలను మరొక సారి పరిశీలించి నివేదికను తయారుచేసి కలెక్టర్ కు అందజేస్తామని రైతులకు ఆమె తెలిపారు. అనంతరం వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పని చేసేలా సిబ్బందికి సూచించాలని రైతులు డీఏవో ని కోరారు. నివేదికను తయారు చేసిన తర్వాత ఫిర్యాదుదారునకు ఒకకాఫీని అందజేస్తామని ఆమె తెలిపారు. 2023 సంవత్సరానికి సంబంధించి బీమాను కూడా మంజూరయ్యేలా చూడాలన్నారు.విచారణలో టెక్నికల్ ఏవో రాకేష్ నాయక్ మండల వ్యవసాయ అధికారి మధుకర్, ఏఈఓ భరత్, డిఏఓ అధికారి పినాకపాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఘటనపై రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

బత్తలపల్లి, జూన్ 26 ప్రభాతవార్త



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకున్న ఆర్డీవో మహేష్



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ప్రదేశాలను పరిశీలిస్తున్న ఆర్డీవో మహేష్, తాసిల్దార్ స్వర్ణలత

మండలంలోని రావూవప్పురం గ్రామంలోని చిత్రావతి నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తున్నారన్న సమాచారంతో ఆర్డీవో మహేష్, తహసీల్దార్ స్వర్ణలతలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం అధికారులు రావూవప్పురం గ్రామానికి చేరుకుని ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా, అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్లను 1 జెసిబి వాహనాలను గుర్తించి భారీ జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే సేకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అక్రమ ఇసుకతవ్వకాలు పర్యావరణానికి హానికరమైందిగా ఉండటం తోపాటు రాష్ట్రానికి ఆదాయనష్టాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం అయితే మైన్స్ మినరల్స్ (డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టం కింద నేరంగా పరిగణించి కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీస్ శాఖ, గనుల శాఖకు తగిన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలందరూ ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అధికారులు దృష్టికి తీసుకురావాలని, ఎవరు చట్టాన్ని అతిక్రమించిన వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీ ద్వారా అధికారులు అక్రమ చర్యలపై నిఘా కొనసాగిస్తున్నారని, ఎవ్వరినీ ఉపేక్షించమన్న కఠిన సంకేతం అందిస్తున్నారు.

# జీవాల పెంపకం దారులను అభివృద్ధిలో తెచ్చేందుకు ప్రభుత్వం కృషి

బత్తలపల్లి, జూన్ 26 ప్రభాతవార్త



గొర్రెలకు నట్టల నివారణ మందును తాపిస్తున్న ఏడి శ్రీనివాసులు

రాష్ట్ర ప్రభుత్వం జీవాల పెంపకం దార్లను ఆర్థికంగా బలోపేతం చేయుటకు మండలంలో ఉన్న మొత్తం జీవాలకు ఉచితంగా డివార్మింగ్ మందులు అందిస్తున్నారన్నారని పశువైద్యశాల ఏడి శ్రీనివాసులు తెలిపారు. గొర్రెల మందల దగ్గరకే పశువైద్య సిబ్బంది వెళ్లి అన్నింటికీ మందులు త్రాపిస్తున్నామని ఈ అవకాశం గొర్రెల పెంపకం దార్లు ఉపయోగించు కోవాలని కోరారు. గొర్రెల్లో, మేకల్లో నట్టల నివారణ వల్ల జీవాల ఆరోగ్య మెరుగుపరుస్తుందన్నారు. బరువు పెరుగుదలను పెంచుతుంది మరియు మరణాలరేటును తగ్గిస్తుంది. అంతేకాకుండా నట్టలనివారణ గొర్రెలనుండి వచ్చేమాంసం, ఉన్నినాణ్యతను మెరుగు పరుస్తుందన్నారు. నట్టలు గొర్రెలశరీరంలో పోషకాలను పీల్చుకుంటాయన్నారు. దీనివల్ల గొర్రెలు బలహీనపడతాయని, నట్టల నివారణ మందులు వాడటం వలన గొర్రెలు ఆరోగ్యంగా ఉంటాయి.: నట్టలు లేనప్పుడు, గొర్రెలు ఆహారాన్ని బాగా జీర్ణంచేసుకుంటాయని, దానివలన బరువు పెరుగుతాయన్నారు. నట్టలవల్ల వచ్చేవ్యాధులు గొర్రెలను చంపేఅవకాశం ఉందన్నారు. నట్టలనివారణ మందులు వాడటం వలన మరణాల రేటు తగ్గుతుందన్నారు. మాంసోత్పత్త పెరుగుతుందని, ఆర్థిక నష్టాలు తగ్గుతాయన్నారు. గొర్రెల మరణాలు, వాటిఆరోగ్యం క్షీణించడంవల్ల కలిగే ఆర్థికనష్టాలను నివారించుకోవచ్చున్నారునట్టల వ్యాప్తిని నివారిస్తుంది: నట్టల నివారణ మందులు వాడటం వలన గొర్రెలనుండి నట్టలు ఇతరగొర్రెలకు వ్యాపించకుండా నివారించవచ్చున్నారు. నట్టల నివారణ మందులను వాటి వయస్సు మరియు బరువును బట్టి వేయించుకోవాలన్నారు. నట్టల నివారణ మందులను వాడే ముందు వైద్యుడి సలహా తీసుకోవాలన్నారు. నట్టల నివారణ మందులను వాడిన తర్వాత, గొర్రెలను కొన్ని రోజులు వేరే చోట ఉంచాలి, తద్వారా నట్టలు ఇతర గొర్రెలకు వ్యాపించకుండా ఉంటుందన్నారు. గొర్రెల చుట్టూ పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏడి శ్రీనివాసులు, సిబ్బంది సురేష్, మారుతీ, రాము, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

# బహుజన చైతన్య వేదిక నూతన కమిటీ ఎంపిక



రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడికి సన్మానం దృశ్యం

అమరాపురం జూన్ 26 ప్రభాతవార్త

అమరాపురం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ శృతి వనం నందు బహుజన చైతన్య వేదిక తాలూకా మరియు మండల కమిటీల ఎంపికను బహుజన చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపకలు అధ్యక్షులు డాక్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపికచేయడం జరిగింది.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాయలసీమ జోనల్ డివిజనల్ ప్రధానకార్యదర్శి ఏనారాయణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రోద్దంబాబుప్రసాద్‌లు హాజరయ్యారు. ఇందులో తాలూకా కమిటీ అధ్యక్షులుగా వడుగురు ఆటోతిప్పయ్య,తాలూకు ఉపాధ్యక్షుడిగా టి శంకర్, మధు, మంజునాథ్, తాలూకా జనరల్ సెక్రటరీగా ఎల్లోటి హనుమంతు, తాలూకా కార్యదర్శిగా తిప్పే హనుమంతు, తాలూకా జాయింట్ సెక్రెటరీగా గుడిబండ రవిలు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా జి ప్రసాద్, కేంచప్ప, నరసింహప్పలను ఎంపికచేశారు. అదేవిధంగా అమరాపురం మండల కమిటీ అధ్యక్షులుగా వీరాపురం సురేష్, ఉపాధ్యక్షులుగా హల్కూర్ కరియన్న, భూతరాజు,రాజేష్, ప్రధానకార్యదర్శిగా నిదురఘట్ట మంజునాథ్, కార్యదర్శులు గా సిద్దేశ్వర వలస కుమార్, విరప సముద్రం రాజప్ప, సమన్వయకర్తగా గౌడనుకుంట రామచంద్రప్ప, మండల మైనార్టీ అధ్యక్షులుగా హి దాయత్, ఉపాధ్యక్షులుగా పిటపి దాదా పీర్, ఇర్ఫాద్ మండల ఈసీ మెంబర్లుగా కాచి కుంట హనుమంతరాయ, కాచికుంట నితిన్, రాజు, నవీన్ ,నరసింహామూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

# అమరాపురం టిడిపి మండల కన్వీనర్ గా కృష్ణమూర్తి

అమరాపురం జూన్ 26 ప్రభాతవార్త.



టిడిపి మండల కన్వీనర్ ను అభినందిస్తున్న దృశ్యం



టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దృశ్యం

అమరాపురం మండలం తెలుగు దేశం పార్టీ కన్వీనర్ గా దేవగానపల్లి కృష్ణమూర్తిని ఎంపికయ్యారు. అదేవిధంగా మండ ల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా అమరాపురం పట్టణానికి చెందిన ఎం నాగరాజు క్లస్టర్ 1 అగ్రహారంనవీన్‌కుమార్, కోక్లస్టర్‌గా వీరాపురంచెన్నప్ప, క్లస్టర్2 హేమావతి కృష్ణమూర్తి, కోక్లస్టర్‌గా కనకనపల్లి మంజు తారక్‌లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామిలు సమక్షంలో వారిని అభినందించారు. పార్టీ మీపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవులకు న్యాయం చేయడంతో పాటు గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని నాయకులను కార్యకర్తలను ఐకమత్యంగా చూసుకోవాలని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు సన్మానం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నూతనంగా ఎంపికైన మండల కన్వీనర్,ప్రధాన కార్యదర్శి మరియు క్లస్టర్, కో క్లస్టర్లకు అభినందనలు తెలిపారు.

# మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా తిప్పేస్వామి

అగళి, జూన్ 26 ప్రభాతవార్త





కన్వీనర్ తిప్పేస్వామి,ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్

తెలుగుదేశం ప్రభుత్వం నూతన మండల కమిటీని ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు చొరవ తీసుకుని ఐదు మండలాల్లో సంస్థాగత కన్వీనర్లను, కమిటీని నియమించింది. ప్రధాన కార్యదర్శిగా ఎం.విశ్వనాథ్, ఎం.గొల్ల హట్టి, క్లస్టర్ కన్వీనర్‌గా శివకుమార్ దొక్కలపల్లి, కో కన్వీనర్‌గా కె.శివన్న (అగళి) తదితర కమిటీని అధికారికంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా మండల కమిటీగా ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, మంత్రి నారాలోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలిపారు.

# 41 ఎక్సైజ్ పాత కేసులు లోక్ అదాలత్‌లో కొట్టివేత

అగళి, జూన్ 26 ప్రభాతవార్త

అగళి మండలంలో 2021 నుంచి అక్రమ మద్యం అమ్మేవారిపై 41 మందిపై 41 కేసులు ఉన్నాయి. సదరు కేసులకు లోక్ అదాలత్ ద్వారా కోర్టు వారు కొట్టివేయాలని ఆర్డర్‌ను జారీ చేసింది. వాళ్లు అమ్ముతున్న కర్ణాటక మద్యం ఏ మోతాదులో ఉందో దాని మేరకు కోర్టు వారు జరిమానా విధించినట్లు ఎస్ఐ వీరేష్, ఏఎస్ఐ శ్రీరాములు, బషీర్ తెలిపారు. ఎక్సైజ్ కేసులు ఉన్న వారికి పోలీసులు సమాచారం అందించి, కోర్టుచెప్పిన విధంగా 41 మందికి జరిమానా విధించారు. సదరు జరిమానా డబ్బును చలానా రూపంలో కోర్టు ద్వారా ఎక్సైజ్ శాఖకు పంపనున్నారు. పాత ఎక్సైజ్ కేసులను లోక్ అదాలత్‌లో మండలంలో ఉన్న కేసులన్నింటిని కొట్టి వేశారు.

# బదిలీ అయిన టీచర్లకు ఘన సన్మానం

అగళి, జూన్ 26 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆలూడి పాఠశాలలో పని చేస్తున్న జయసుధ, భోజేగౌడ్ ఉపాధ్యాయులు ఆలూడి పాఠశాలలో మంచి సేవలు అందించారని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు అన్నారు. జయసుధ టీచర్ రాయదుర్గం మండలానికి, భోజేగౌడ ఆలూడి మోడల్ ప్రైమరీ స్కూల్ నుంచి పి.బ్యాడిగెర మోడల్ ప్రైమరీ స్కూల్‌కు బదిలీ అయ్యారు. వారు ఇన్నిరోజులు విద్యార్థులకు అందించిన సేవలను నెమరు వేసుకున్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ నరసింహరాజు బదిలీ అయిన టీచర్లను ఘనంగా సన్మానించారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను దుర్భరం చేసుకోవద్దు

## -జడ్జీ, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి




సమావేశంలో మాట్లాడుతున్న జడ్జీ, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త

మత్తు పదార్థాలకు బానిసలైతే వారి జీవితాలు దుర్భరమవుతాయని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జీ, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ డి.దుర్గాకళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడకుండా తోటి వారితో కలిసి మెలిసి స్నేహపూర్వకంగా నడుచుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో మొబైల్ ఫోన్ వినియోగం



హాజరైన విద్యార్థులు

ఒక వ్యసనంలా మారిందని అవసరం అయినపుడు మాత్రమే మొబైల్ ఫోన్లను వినియోగించాలన్నారు. బాలికల రక్షణకు ఎన్నో చట్టాలు రూపొందించబడ్డామని ఎప్పుడైనా ఎవరికైనా అన్యాయం జరిగితే వాటిని సద్వినియోగం చేసుకొని న్యాయం పొందాలని దుర్వినియోగం చేయవద్దన్నారు. వాహనాలు నడిపే సమయంలో రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని, వేగం కన్నా ప్రాణం మిన్నని గుర్తించుకోవాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే పోలీసులు, హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్‌చేసి సాయం పొందవచ్చన్నారు. ఆడవారు నేడు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఆడ, మగ వివక్షను విడనాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ, వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డా॥బి.వెంకటరాముడు, కె.ఎం.రాజేష్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# 28న రేణుమాకులపల్లిలోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ భూముల కౌలుకు బహిరంగ వేలం

## - ఉరవకొండ సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి బి.విజయ్‌కుమార్

మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంలోగల ఉరవకొండ సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయానికి చెందిన సర్వే నంబర్ 103లోని 9.67 ఎకరాల భూమిని కౌలుకు ఇవ్వడానికిగాను ఈనెల 28వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు ఉరవకొండ పట్టణంలోని సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఉరవ కొండ సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. భూములను 3 సంవత్సరాల పాటు కౌలుకు ఇవ్వడానికి వేలం నిర్వహిస్తున్నామని దేవస్థానానికి బకాయి ఉన్నవారు, లావాదేవీలు ఉన్నవారు వేలంలో పాల్గొనరాదన్నారు. వేలంలో పాల్గొనదలచిన పాటదారుడు వేలముకు ముందుగా 1,000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పాడిన పాట మొత్తం పూర్తిగా వెంటనే చెల్లించాల్సి ఉంటుందని చెల్లించని పక్షంలో కట్టిన డిపాజిట్టును ఫర్‌ఫిట్‌చేసి సదరు భూమిని మరలా వేలం వేస్తామని ఈవో కె.విజయ్‌కుమార్ వివరించారు.

# గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయించండి

## ఏ డి డాక్టర్ శ్రీరాములు నాయక్

పెనుకొండ జూన్ 26 ప్రభాతవార్త



జీవాలకు నట్టల నివారణ మందులు వేస్తున్న పశుసంవర్ధక శాఖ సిబ్బంది

పశుసంవర్ధక శాఖ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీరాములు నాయక్ రైతులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులువేసే కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏరియా పశువైద్యశాల పెనుకొండ రొద్దం మండలాలలో 120840 గొర్రెలకు 33009 మేకలకు ఉచిత నట్టాల నివారణ మందులు 25062025 నుండి1007 2025 వరకు వేయించుకోవచ్చు అన్నారు ప్రతి ఒక్కరు రైతులు దీనిని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు . కార్యక్రమంలో పెనుకొండ ఎల్ ఎస్ ఏ బి శివప్రసాద్ , కార్యాలయ సిబ్బంది కే మహేష్ పాల్గొన్నారు.

# మడకశిర మండల కన్వీనర్‌గా కల్లుమర్రి నాగరాజు

మడకశిర జూన్ 26 ప్రభాతవార్త;



కల్లుమర్రి నాగరాజు

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌లను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రకటించిన జాబితాలో మడకశిర మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా కల్లుమర్రి నాగరాజును నియామకం చేసినట్లు ప్రకటించారు. నాపై నమ్మకం ఉంచి నన్ను మండల కన్వీనర్‌గా నియమించినందులకు మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లకు మండల కన్వీనర్ నాగరాజు కృతజ్ఞతలను తెలియజేశారు. ఇందుకు సహకరించిన మడకశిర పట్టణ తేదేపా నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలను తెలియజేశారు.

# పాడి, గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వము అండగా ఉంటుంది

## - వాటి పోషణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. - నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత...



గొర్రెలకు నట్టల నివారణ మందులను వైద్యాధికారులతో కలిసి వేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, జూన్ 26 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో, పాడి, గొర్రెలు మేకల పెంపకం దారులకు, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎంతోమందిని ఆదుకుంటుంద ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గురువారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో గొర్రెల పెంపకం దారులకు నట్టల నివారణ మందులు, స్థానిక మండల నాయకులు పశుసంవర్ధక శాఖ అధికారులు, పెంపకం దారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత కలిసి మందుల పంపిణీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలు అనారోగ్యాల బారిన పడకుండా ఈ మందులు పంపిణీ జరుగుతోందని, ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలలోని గొర్రెలు, మేకలకు, 20లక్షల విలువైన 3.50లక్షల డోసుల నట్టల నివారణ మందులను రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా పాడి, గొర్రెలు, మేకల పెంపకం సాగుతోందన్నారు. దీని ద్వారా ఎంతో మంది జీవనోపాధి పొందుతున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో రోగాలు రావడం వల్ల అవి చనిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఇలాంటి సమయంలో స్థానికంగా ఉన్న వెటర్నరీ వైద్యులను సంప్రదించాలని సూచించారు. గొర్రెలు, మేకలకు ఎలాంటి రోగాలు రాకుండా నట్టల నివారణ మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పాడి రైతులకు, గొర్రెలు, మేకల పెంపకదారులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పెంపకం దారులు పాల్గొన్నారు.

# క్లస్టర్ కన్వీనర్‌గా బేగార్లపల్లి రవి

మడకశిర జూన్ 26 ప్రభాతవార్త;



బేగార్లపల్లి రవి

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్లను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రకటించిన జాబితాలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్‌గా బేగార్లపల్లి రవిను నియామకం చేసినట్లు ప్రకటించారు. నాపై నమ్మకం ఉంచి నన్ను క్లస్టర్‌కన్వీనర్‌గా నియమించినందులకు మడకశిరశాసనసభ్యులు ఎంఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లకు క్లస్టర్ కన్వీనర్ బేగార్లపల్లి రవి కృతజ్ఞతలను తెలియజేశారు. ఇందుకు సహకరించిన మడకశిర పట్టణ తేదేపా నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలను తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజంపై ఆదర్శ విద్యాసంస్థలో అవేర్నెస్ క్యాంప్

గోరంట్ల, జూన్ 26 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

స్థానిక శ్రీకృష్ణదేవ రాయ జూనియర్ కాలేజ్, ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, బాలమోహన్‌ల పర్యవేక్షణలో డ్రగ్స్, మాదకద్రావ్యాలను వాడితే దానికి బానిసలైతే జీవితాలు నాశనం అవుతాయని, మత్తు పానీయాలు, గుట్కా, జరద, కోకైన్ తదితర వాటికి యువత దూరంగా వుండాలని వక్తలు తెలియచేశారు, అలాగే క్రమశిక్షణతో మెలగాలని, సత్ప్రవర్తన కలిగి ఆదర్శ వంతమైన భావాలు కలిగి వుండాలని కళాశాల విద్యార్థులకు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లక్ష్మీ, సుహాసిని, అరవింద, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇంటి వద్దే బియ్యం పంపిణీ చేసిన తహాశీల్దార్

గుత్తి, జూన్ 26 ప్రభాతవార్త



లబ్ధిదారులకు బియ్యం అందచేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఆశానగర్ లో గురువారం వృద్ధులు, దివ్యాంగుల రేషన్ కార్డు లబ్ధిదారులకు తహశీల్దార్ పుణ్యవతి బియ్యాన్ని వారి ఇంటి వద్దనే పంపిణీ చేశారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు నేరుగా రేషన్ డీలర్ ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, విఆర్ఓ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

గుత్తి, జూన్ 26 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని విరుపాక్షిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ వైద్య సిబ్బందిచే 120 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 54 మందిని శస్త్రచికిత్స కోసం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎఫ్ విరుపాక్షిరెడ్డి, జెజిఎంవి ప్రమోద్ తదితరులు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యశిబిరానికి హాజరైన వారికి భోజన సౌకర్యం కల్పించారు.



మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

09ATP27_09ATP27.qxd 26-06-2025 PM 10:17 Page 1



# అమరాపురం మండల క్లస్టర్, కోక్లస్టర్‌లు నియామకం






టిడిపి క్లస్టర్ కన్వీనర్ కో కన్వీనర్లు దృశ్యం

అమరాపురం జూన్ 26 ప్రభాతవార్త

అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్ మరియు క్లస్టర్ కో కన్వీనర్లను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు గురువారం ప్రకటించారు. క్లస్టర్ 1 కన్వీనర్ గా అగ్రహారం నవీన్ కుమార్, కో కన్వీనర్ గా వీరాపురం చెన్నప్పలను నియమించారు. క్లస్టర్ 2 కన్వీనర్ గా హేమావతి కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ గా కనకనపల్లి మంజు తారక్ లను నియామకం చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని క్లస్టర్ కన్వీనర్ కో కన్వీనర్లకు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు సూచించారు.

# 65 సంవత్సరాలు పైబడిన లబ్ధిదారులకు ఇంటివద్దకే రేషన్

- మండల తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా



తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు 65 సంవత్సరాల వయసు పైబడిన, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రతినెలా 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఎఫ్‌పీ షాపు డీలర్లు ఇంటివద్దకే వెళ్లి రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని వారెవరూ ఎఫ్‌పీ షాపులవద్దకు రానవసరం లేదన్నారు. మండలంలో 65 సంవత్సరాలు పైబడిన, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన రేషన్ కార్డు లబ్ధిదారులు 3,104 మంది ఉన్నారని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా వివరించారు.

# నిప్పు పెట్టడంతో గుర్తుతెలియని ద్విచక్రవాహనం దగ్ధం

- రాయంపల్లి రోడ్డు రెండు రోజుల క్రితం ఘటన

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త



నిప్పు పెట్టడంతో కాలిపోయిన ద్విచక్రవాహనం

పట్టణ శివారు రాయంపల్లి రోడ్డులో ఎవరో నిప్పుపెట్టడంతో ద్విచక్రవాహనం దగ్ధమైంది. ప్రధాన రోడ్డుకు పక్కన ఒక నివాసగృహానికి సమీపంలో నిలిపి ఉంచిన గుర్తుతెలియని ద్విచ క్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఈనెల 24వ తేదీన రాత్రి నిప్పుపెట్టడంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. కాగా దాదాపు వారం రోజుల క్రితం సదరు ద్విచక్రవాహనం నెరమెట్ల-గాజుల మల్లాపురం గ్రామాల మధ్య కల్వర్టుపై కనిపించిందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఆ ద్విచక్రవాహనం ఎవరిది, ఎందుకు ఇక్కడ నిలిపి ఉంచారు, ఎవరు నిప్పంటించారు అన్నది తెలియరావడంలేదు, ద్విచక్రవాహనంను ఏదైనాఅసాంఘికకార్యకలాపాలకు వినియోగించి ఎవరూ గుర్తుపట్టకూడదని ఉద్దేశపూర్వకంగానే నిప్పుపెట్టారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు ఈ విషయమై తగిన విచారణ చేయాల్సి ఉంది.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

- సేవలను కొనియాడిన తోటి ఉపాధ్యాయులు



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతున్న ఇతర ఉపాధ్యాయులు

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు, కొత్తగా వచ్చిన వారికి స్వాగత కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాలలో 8 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా అంకితభావంతో పనిచేసి ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా వివిధ పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు ఇటుక నల్లప్ప (లెక్కలు), శ్రీనివాసరావు (సైన్సు), ముద్దలాపురం శ్రీనివాసులు (ఇంగ్లీష్), మృత్యుంజయ (ఫిజికల్ సైన్సు)ను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారి సేవలను పలువురు కొనియాడారు. అదేక్రమంలో వివిధ పాఠశాలల నుండి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు గోపాలకృష్ణ (ఫిజికల్ సైన్సు), విజయ్‌కుమార్ (బయోలాజికల్ సైన్సు)కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, నాసిర్, జబీన, లలిత, ప్రవీణ్‌బాబు తదితరులు ఉన్నారు.

# యువత మాదక వస్తువులకు దూరంగా ఉండండి

- సిఐ సురేష్ పిలుపు



ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న సిఐ సురేష్

పావగడ, జూన్ 26 ప్రభాతవార్త

డ్రగ్స్, మద్యపానం, గంజాయి, గుట్కా తదితర మాదక వస్తువులకు యువత దూరంగా ఉండాలని పావగడ పట్టణ సిఐ సురేష్ పిలుపునిచ్చారు. మాదక వస్తువులకు వ్యతిరేకంగా గురువారం పావగడ పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక గురుభవనం మైదానం నుంచి ప్రారంభమై శని మహాత్మ సర్కిల్ వరకు చేరుకుంది. ఈ ర్యాలీలో పట్టణ సీఐ సురేష్ మాట్లాడుతూ.. మాదక వస్తువులను సేవించడం వల్ల యువత తప్పుదారి పడుతున్నదని సమాజంలో యువకులు తప్పుదారి పడుతున్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. యువకులు వీటికి దూరంగా ఉండి సమాజంలో సత్ప్రవర్తన కలిగి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, శ్రీనివాస్, దీపక్, సందేశ్, సంపత్, ఆటో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సేవలను గుర్తించి ఎఫ్‌ఆర్‌సీఏను పునరుద్ధరించండి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఏబీబీఎస్ఎస్ జాతీయ గౌరవాధ్యక్షులు ఎస్.కె.కేశవనాయక్ లేఖ



రాష్ట్రపతికు ఫ్యాక్స్ ద్వారా పంపిన లేఖను చూపుతున్న దృశ్యం

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త

1969 నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కరువు పీడిత అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూల్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిస్వార్థంగా కృషి చేస్తున్న ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ సేవలను గుర్తించి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గురువారం ఫ్యాక్స్ ద్వారా లేఖ పంపినట్లు అఖిల భారత బంజారా సేవా సంఘం జాతీయ గౌరవాధ్యక్షులు ఎస్.కె.కేశవనాయక్ తెలిపారు. ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ గ్రామీణ ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య సంరక్షణ, పేదలు, అవసరంలో ఉన్నవారికి పారిశుద్ధ్య సౌకర్యాలతో కూడిన గృహాలు, మహిళా సాధికారత, వాటర్ షెడ్ల అభివృద్ధి (నీటి వనరుల పునర్జీవనం, సూక్ష్మనీటి పారుదల ప్రోత్సాహం, జీవనోపాధి), వికలాంగ పిల్లలకు సమగ్ర విద్య, జీవిత నైపుణ్య విద్యా కేంద్రాల ఏర్పాటు, అభివృద్ధి, విద్యాసంస్థల నిర్మాణం, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా పథకాలు, ఆర్‌వో మినరల్ ప్లాంట్లు ఏర్పాటు లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి నిర్వహిస్తోందన్నారు. ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్‌జారీ ప్రస్తుతం పెండింగ్‌లోఉందని ఇది కొనసాగుతున్న అభివృద్ధి న ఒక్షేమ జోక్యాలను ముందుకు తీసుకెళ్లే వారి సామర్థ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సు ఆమోదం, జారీ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షాకు తెలియజేయాలని లేఖలో పేర్కొన్నట్లు ఎస్.కె.కేశవనాయక్ తెలిపారు.

# ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి.జె.బి.రవీంద్ర కుమార్ బాధ్యతల స్వీకారం

- కర్నూల్ ప్రభుత్వ ఐటీఐకు బదిలీ అయిన ఎల్.నాగరాజు

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.జె.బి.రవీంద్ర కుమార్

ఉరవకొండ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) నూతన ప్రిన్సిపాల్‌గా డి.జె.బి.రవీంద్ర కుమార్ గురువారం (ఎఫ్ఏసీ) బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఎల్.నాగరాజును ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో కర్నూలు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థకు బదిలీ చేయగా ఆయన స్థానంలో తాడిపత్రి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ వైస్ ప్రిన్సిపాల్‌గా ఉన్న డి.జె.బి.రవీంద్ర కుమార్‌కు ఉరవకొండ ఐటీఐ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈక్రమంలో ఆయన ఐటీఐకు చేరుకొని బాధ్యతలు చేపట్టగా తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆశ కార్యకర్త పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

-రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఒక ఆశ కార్యకర్త ఉద్యోగం ఖాళీను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ వెలువడిందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల్గిన 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ సూచించారు.

# కుంచటిగ సముదాయ భవన నిర్మాణానికి కెఎన్ పల్లి సురేష్ ఒక లక్ష విరాళం

మడకశిర జూన్ 26 ప్రభాతవార్త;



కెఎన్ పల్లి సురేష్‌ను సన్మానిస్తున్న కుంచటిగలు

మండల పరిధిలోని బేగార్లపల్లి వద్ద నిర్మిస్తున్న కుంచటిగల సముదాయ భవన నిర్మాణానికి కెఎన్ పల్లి సురేష్ నియోజకవర్గ కుంచటిగల సంఘం అధ్యక్షుడు అనంతరాజుకు గురువారం రూపాయలు ఒక లక్ష విరాళం అందించారు. కుంచటిగల సముదాయ భవననిర్మాణంను సందర్శించి కెఎన్.పల్లి సురేష్ భవన నిర్మాణం కోసం తన వంతుగా రూపాయలు 1లక్షను కుంచటిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజుకు అందించారు. ఈసందర్భంగా అధ్యక్షులు అనంతరాజు సంఘం తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేసి ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం.రంగనాథ్, మాలేగౌడు తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండలో మంత్రి సవితమ్మ కార్యక్రమాలకు భారీగా తరలివెళ్లిన గోరంట్ల టిడిపి శ్రేణులు

-టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, సీనియర్‌నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదానం

గోరంట్ల, జూన్ 26 ప్రభాతవార్త



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం



పెనుకొండకు తరలి వెళుతున్న టిడిపి శ్రేణులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు నేషనల్ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా గోరంట్ల పట్టణం నుండి పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో మాదక ద్రవ్యాల నివారణ ర్యాలీకి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు పెద్దఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా పెనుకొండకు తరలివెళుతున్న వారికి గోరంట్ల మండల టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, మండల నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, మండల నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, మాజీ సింగిల్‌విండో ప్రెసిడెంట్ ఉత్తమరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అజంతుల్లా, మైనారిటీ యువనాయకులు ఉమర్‌ఖాన్, కురుబ మహేంద్ర, దేవాంగం శ్రీనివాసులు, ఉస్మాన్, మాజీ వార్డు మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు, నరేష్‌యాదవ్, రోహిత్, సుబహాన్, కాంగారెడ్డిపల్లి ఆది, బోయ నాగమణి, గాండ్ల భారతి, బొబ్బిలి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-డిఎస్‌పి శ్రీనివాస్

గుంతకల్లు, జూన్ 26 ప్రభాతవార్త



డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు




హాజరైన విద్యార్థులు

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డిఎస్‌పి శ్రీనివాస్ పిలువునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మత్తువదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అజంతా సర్కిల్ వద్ద విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో యువత ఎక్కువగా చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని పేర్కొన్నారు. మత్తుపదార్థాలకు ఒక్కసారి బానిసలైతే జీవితాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నుండి స్నేహితులు, కుటుంబ సభ్యులను కాపాడుకోవాలన్నారు. మెరుగైన సమాజం కోసం పోలీస్ శాఖతో చేతులు కలిపి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ విక్రయాలు జరిపితే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం అజంతా సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్ సిఐలు బి.మనోహార్, ఏపి మస్తాన్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో పాటు, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, బిజెపి నాయకురాలు విజయలక్ష్మి, విద్యార్థి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కిరాణా దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు

గుంతకల్లు, జూన్ 26 ప్రభాతవార్త



కిరాణా దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

పట్టణంలోని పలు కిరాణా దుకాణాలపై గురువారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. నకిలీ గుడ్ నైట్ లిక్విడ్ వ్యాపరైజర్లు విక్రయిస్తున్నారంటూ గోద్రెజ్ కంపెనీ ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. దోమల నివారణ కోసం ఇళ్లల్లోవాడే లిక్విడ్ వ్యాపరైజర్లను కొంతమంది కేటుగాళ్లు నకిలీవి విక్రయిస్తూ జనాలను బురిడీకొట్టిస్తున్నారు. ఈదాడుల్లో నకిలీ గుడ్‌నైట్‌లిక్విడ్ పట్టుపడటం గమనార్హం. సాధారణప్రజలకు నకిలీకి, ఒరిజినల్‌కుతేడా తెలియనంతగా ఒరిజినల్‌తో సమానంగా ఈ లిక్విడ్ వ్యాపొరైజర్‌ను తయారు చేశారు. అధికారులు సదరు కిరాణా యజమానిని ప్రశ్నిస్తే తాము లోకల్‌గా వున్న డీలర్‌తో ఈ సరుకు కొన్నామని తమకు ఏమి తెలియదని బుకాయించారు. అయితే కొన్ని ఒరిజినల్‌తో నకిలీవి కలిపి విక్రయిస్తున్నారా లేదా, నకిలీవి మాత్రమే విక్రయిస్తున్నారా అన్నది విచారణలో తేలాల్సి వుంది.

# కసాపురం రిజర్వాయర్ పనులను ప్రారంభించాలి

గుంతకల్లు, జూన్ 26 ప్రభాతవార్త



కసాపురం రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

మండలంలోని కసాపురం రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి రామురాయల్ అధ్యక్షతన గురువారం సిపిఐ బృందం రిజర్వాయర్‌ను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామిలు మాట్లాడుతూ శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు, సంఘాల, దోసలుడికి గ్రామాలకు తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం 2001లో రిజర్వాయర్‌ను ప్రారంభించిందన్నారు. 3 కోట్ల రూపాయల వ్యయంతో 16 ఎకరాల్లో ప్రారంభించిన రిజర్వాయర్‌ను గాలికి వదిలేశారని మండిపడ్డారు. హంద్రీనీవా నీటితో రిజర్వాయర్‌ను నింపి గ్రామాలకు నీరు అందించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్, రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వైసిపి మద్దతు



మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు మద్దతు ప్రకటిస్తున్న దృశ్యం

గుంతకల్లు, జూన్ 26 ప్రభాతవార్త

తమ సమస్యల ను పరిష్కరించా లని కోరుతూ మున్సిపల్ ఇంజ నీరింగ్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు గురువా రం వైసిపి మద్ద తు ప్రకటించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ నైరుతిరెడ్డి, కౌన్సిలర్లు కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా భవాని, నైరుతిరెడ్డిలు మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కార్మికులు గత 18 రోజులుగా సమ్మె చేస్తున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. చాలీచాలని వేతనాలతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరలతో పాటు, వారి పిల్లలను ఎలా చదివించుకుంటారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యకు వంద శాతం ప్రాధాన్యతనిస్తోంది

-మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి చేతుల మీదుగా విద్యా మిత్ర కిట్ల పంపిణీ

గోరంట్ల, జూన్ 26 ప్రభాతవార్త



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపిపి



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ప్రజాప్రతినిధులు, కూటమినేతలు

కూటమి ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు చేయూతనిస్తూ విద్యామిత్ర కిట్లను పంపిణీ చేస్తోందని, సమాజంలో విద్య విలువ కట్టలేని ఆస్తి అని అన్నిరంగాల్లో ఎదుగుదలకు విద్య ఎంతో ముఖ్యమని గోరంట్ల మండల మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల ఎంఆర్‌సి స్కూల్‌లో గోరంట్ల మండల మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, గోరంట్ల మండలకన్వీనర్ బాలకృష్ణచౌదరి,మండలవిద్యాశాఖఅధికారులు జాన్‌రెడ్డప్ప, గోపాల్‌ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణ విద్యామిత్రకిట్లను విద్యార్థులకు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో గోరంట్ల పట్టణకన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, స్థానిక వార్డుమెంబర్‌నాగరాజు, గిరిధర్‌గౌడ్,కురుమాల జయరాం, అజ్మతుల్లా, వార్డు మెంబర్ రామచంద్ర, వృషభదేవుడు, నాగమణి, బొబ్బిలి రామ్మోహన్, షామీర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 26 ప్రభాతవార్త

మత్తు పదార్థాల వ్యసనం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమై భవిష్యత్తు నాశనమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఒ ప్రభాకర్ తదితరుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుండి గాంధీచౌక్ మీదుగా రాజీవ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీచౌక్ వద్ద విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ ఉమాదేవి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ గోపాల్, కళాశాల సిఐఒ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

రాష్ట్ర మైనారిటీ రాష్ట్ర విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ

పుట్టపర్తి (కల్చరల్), జూన్ 26, ప్రభాతవార్త



విలేకరులతో మాట్లాడుతున్న మహమ్మద్ రఫీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నిరూపించుకుందని టిడిపి రాష్ట్ర మైనార్టీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. పుట్టపర్తి లోని తన వ్యక్తిగత కార్యాలయంలో మహమ్మద్ రఫీ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేశారని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తో 16,347 పోస్టులు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పేదలకు భోజనాలు పెట్టే 203 అన్న క్యాంటీన్ల, విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సహాయం, అమరావతి పునః నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖ రైల్వే జోన్ పనులు, తల్లికి వందనం, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు, మత్స్యకారు లకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు రెట్టింపు సహాయం, 90 సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ ఇలా చెప్పుకుంటు పోతే అనేక పథకాలు ప్రజల కు కూటమి ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. త్వరలో రైతు రుణమాఫీ, 15 ఆగస్టు కి మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వస్తుందని, మరెన్న సంక్షేమ పథకాలు సీఎం చంద్రబాబు అమలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# గుత్తిలో వ్యవసాయ డ్రోన్ పంపిణీ

గుత్తి, జూన్ 26 ప్రభాతవార్త

మండలంలోని తురకపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ గ్రూపుకు గురువారం వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటరాముడు వ్యవసాయ డ్రోన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మూడు డ్రోన్లు మంజూరు అయ్యాయన్నారు. డ్రోన్ విలువ 9.80 లక్షలు కాగా 80 శాతం రాయితీపై రైతు గ్రూపులకు అందించడం జరుగుతుందన్నారు. త్వరలో బసినేపల్లి తాండ, బేతాపల్లి గ్రామాలకు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మారుతి, కంపెనీ ప్రతినిధి సతీష్ మానస, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




రైతులకు డ్రోన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

